ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు సన్మానం





2





2

గెలుపొందిన అభ్యర్థులు వీరే..



AKSHARA TODAY

అక్షర టుడే

TOWARDS... TRUTH, TRUST, TREND

www.aksharatoday.in


## ఒక్క ఓటుతో విజయం..



**అక్షరటుడే, గాంధారి:** పంచాయతీ ఎన్నికల్లో ప్రశాంతంగా పోలింగ్ ముగియగా ఫలితాలు సైతం వెలువడుతున్నాయి. ఈ క్రమంలో గాంధారి మండలంలోని చిన్న పోతంగల్ పంచాయతీలో ఒకే ఒక్క ఓటు తేడాతో ఓ అభ్యర్థి విజయం సాధించాడు. దీంతో ఆయన ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. స్వతంత్ర అభ్యర్థి బెస్త సంతోష్‌కు 278 ఓట్లు రాగా.. సమీప ప్రత్యర్థికి 277 ఓట్లు వచ్చాయి. దీంతో ఒక్క ఓటు తేడాతో బెస్త సంతోష్ విజయం సాధించినట్లయ్యింది. దీంతో గ్రామంలో ఆయన మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





ధర్మారంలో క్యూలో నిలబడిన ఓటర్లు



పిట్లం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

# రెండో విడత పోరు ప్రశాంతం

పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండో విడత పోరు ముగిసింది. ఉమ్మడి జిల్లాలో ఆదివారం పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఒకటి రెండు చోట్ల స్వల్ప ఉద్రిక్తతలు మినహా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తలేదు. ఇందుకోసం జిల్లా అధికారులు యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత కౌంటింగ్ ప్రారంభించారు. విజేతలను ప్రకటించిన అనంతరం ఉపసర్పంచులను ఎన్నుకున్నారు.

- అక్షరటుడే, ఇందూరు/ఎల్లారెడ్డి

- నిజామాబాద్‌లో 76.71 శాతం పోలింగ్
- కామారెడ్డి లో 86.08 శాతం ఓటింగ్
- పర్యవేక్షించిన రెండు జిల్లాల ఉన్నతాధికారులు

| నిజామాబాద్ జిల్లా | |
|---|---|
| ధర్పల్లి | 72.54 |
| డిచ్‌పల్లి | 76.32 |
| ఇందల్వాయి | 75.38 |
| జక్రాన్‌పల్లి | 75.07 |
| మాక్లూర్ | 78.92 |
| మోపాల్ | 79.25 |
| నిజామాబాద్ | 80.47 |
| సిరికొండ | 77.48 |





పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న నిజామాబాద్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, కామారెడ్డి కలెక్టర్ సంగ్వాన్, ఎస్పీ రాజేశ్ చంద్ర

| కామారెడ్డి జిల్లా | |
|---|---|
| గాంధారి | 85.22 |
| లింగంపేట | 83.64 |
| మహమ్మద్ నగర్ | 86.68 |
| నాగిరెడ్డిపేట | 88.69 |
| నిజాంసాగర్ | 88.73 |
| పిట్లం | 84.12 |
| ఎల్లారెడ్డి | 89.72 |

### నిజామాబాద్ జిల్లాలో..

నిజామాబాద్ జిల్లాలోని ఎనిమిది మండలాల్లో 196 సర్పంచ్ స్థానాలు, 1,760 వార్డు స్థానాలకు నోటిఫికేషన్ ఇవ్వగా.. 38 సర్పంచ్, 674 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. దీంతో ఆదివారం 158 సర్పంచ్, 1,081 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సీపీ సాయి చైతన్య ఎన్నికల పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి అధికారులకు తగు సూచనలు చేశారు.

### 76.71 శాతం పోలింగ్..

పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై ఒంటిగంట వరకు కొనసాగింది. ఉదయం చలి నేపథ్యంలో ఓటింగ్ కాస్త మందకోడిగా సాగినా.. 8 గంటల తర్వాత కాస్త పుంజుకుంది. జిల్లాలో తొలి రెండు గంటల్లో (ఉదయం 9 గంటల వరకు) 20.49 శాతం ఓటింగ్ నమోదైంది. అలాగే ఉదయం 11 గంటల వరకు 49.13 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ ముగిసే సమయానికి ఒంటిగంట వరకు 72.56 శాతం ఓటింగ్ నమోదైంది. అయితే క్యూ లైన్‌లో ఓటర్లు ఉండడంతో తుది పోలింగ్ శాతం మరింత పెరిగింది. చివరకు 76.71 శాతంగా నమోదైంది. అత్యధికంగా నిజామాబాద్ మండలంలో 80.47 శాతం నమోదవ్వగా.. అత్యల్పంగా ధర్పల్లి మండలంలో 72.54 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం 2,38,838 ఓట్లు ఉండగా..1,83,219 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో మహిళలు 1,06,737 మంది, పురుషులు 76,479 మంది ఓట్లు వేశారు.

### కామారెడ్డి జిల్లాలో 86.08 శాతం..

కామారెడ్డి జిల్లాలో రెండో విడత పోలింగ్ రికార్డు స్థాయిలో నమోదైంది. జిల్లాలోని 7 మండలాల్లో 197 సర్పంచ్ స్థానాలకు, 1,649 వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారు. అయితే ఇప్పటికే 44 సర్పంచ్ స్థానాల్లో, 776 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. దీంతో ఆదివారం 154 సర్పంచ్, 873 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 1,64,301 మంది ఓటర్లు ఉండగా..1,41,424 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 67,768 మంది, మహిళలు 73,656 మంది ఓటేశారు.

కామారెడ్డి జిల్లాలోని రెండో విడత మండలాల్లో తొలి రెండు గంటల్లో (ఉదయం 9 గంటల వరకు) 20.96 శాతం ఓటింగ్ నమోదవ్వగా... ఉదయం 11 గంటల వరకు 57.89 శాతం ఓట్లు పోలయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 77.62 శాతం ఓటింగ్ నమోదైంది. అయితే క్యూ లైన్ లో నిలబడిన ఓటర్లకు ఓట్లు వేసేందుకు అవకాశం ఇవ్వగా.. చివరికి రికార్డు స్థాయిలో 86.08 శాతం ఓటింగ్ నమోదైంది. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, అడిషనల్ కలెక్టర్ విక్టర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, డీఎల్పీవో సురేందర్ పర్యవేక్షించారు.

## ధర్మారంలో స్వల్ప ఉద్రిక్తత

**అక్షరటుడే, డిచ్‌పల్లి:** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా డిచ్‌పల్లి మండలంలోని ధర్మారంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఓ అభ్యర్థి పోలింగ్ కేంద్రంలోకి వచ్చి ప్రచారం చేస్తున్నాడని ఆరోపిస్తూ ప్రత్యర్థి వర్గం ప్రజలు లోపలికి చొచ్చుకువచ్చారు. దీంతో అప్రమత్తమైన డిచ్‌పల్లి ఎస్సై ఆరిఫ్, కానిస్టేబుళ్లు వారిని బయటకు పంపించేశారు. అయినప్పటికీ వారు పోలింగ్ కేంద్రం బయట బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. అనంతరం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.




– మరిన్ని చిత్రాలు 2వ పేజీలో..


# కామారెడ్డిలో తాగునీటి కటకట

- భగీరథ నీళ్లురాక ఇబ్బందులు

**అక్షరటుడే, కామారెడ్డి:** ఎండాకాలం ఇంకా మొదలు కానేలేదు. అప్పుడే తాగునీటి సమస్య ఎదురవుతోంది. కామారెడ్డి పట్టణంలో ప్రతిసారి ఎండాకాలంలో తాగునీటికి ఇబ్బందులు తప్పవు. అయితే ఈసారి ఇలాంటి ఇబ్బందులు ఉండకుండా ఉండేందుకు అమృత్ స్కీమ్ కింద తాగునీటి కొరత లేకుండా పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం రెండు రోజులకు ఒకసారి మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు.

### ఆరు రోజులుగా నీళ్లు లేవు..

అయితే కామారెడ్డి పట్టణంలోని శ్రీరంనాగర్ కాలనీలో గత ఆరు రోజులుగా భగీరథ నీళ్లు రావడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోయారు. తాగునీటి కొరతతో ఇంటిముందు డ్రమ్ములను ఏర్పాటు చేసుకుని ట్యాంకర్ల ద్వారా నీటిని నింపి రెండు మూడు రోజుల పాటు నిల్వ ఉంచుకుంటున్నామని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి భగీరథ నీటిని వదిలి నీటి సమస్య తీర్చాలని కోరుతున్నారు.



## సౌత్ ఇండియా వర్సిటీ వాలీబాల్ పోటీలకు లావణ్య ఎంపిక



**అక్షరటుడే, బాన్సువాడ:** సౌత్ ఇండియా యూనివర్సిటీ స్థాయి వాలీబాల్ పోటీలకు బాన్సువాడ మండలం కొత్తబాది గ్రామానికి చెందిన ధారావత్ లావణ్య ఎంపికైంది. ఆమె మహాత్మా గాంధీ యూనివర్సిటీ మహిళల వాలీబాల్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. లావణ్య జెడ్పీ హెచ్ఎస్ తిర్మలాపూర్ పాఠశాలలో పదో తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తిచేసింది. బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివింది. బాన్సువాడ ఎస్ఎస్ఎల్ కాలేజీలో డిగ్రీ చదివింది. ప్రస్తుతం నల్గొండలోని ముసుకు మధుసూదన్ రెడ్డి కళాశాలలో బీపీడీ కోర్సు చదువుతోంది. ఈనెల 15 నుంచి 19 వరకు తమిళనాడులోని చెన్నై ఎస్ఆర్‌టీఎంయూ యూనివర్సిటీలో నిర్వహించే సౌత్ ఇండియా యూనివర్సిటీ వాలీబాల్ టోర్నీలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ జట్టును కెప్టెన్‌గా లావణ్య ప్రాతినిధ్యం వహించనుంది. ఈ ఘనత సాధించడంపై కొత్తబాది గ్రామస్థులు, ముసుకు మధుసూదన్ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ సాహు, కోచ్ సురేందర్ తదితరులు ఆమెను అభినందించారు. గ్రామానికి, కళాశాలకు లావణ్య గర్వకారణమని వారు పేర్కొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆర్మూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల 1976-77 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలోనే ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారంతా 50 ఏళ్ల క్రితం తాము చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- అక్షరటుడే, ఆర్మూర్

## భక్తిశ్రద్ధలతో బీరప్ప ఆలయ వార్షికోత్సవం



**అక్షరటుడే, బోధన్:** పట్టణంలోని 18వ వార్డులో కుర్మ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప ఆలయ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారిని ప్రతిష్ఠించి ఏడాది పూర్తవడంతో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, శంకర్, పోశెట్టి, సాయిలు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను సత్కరించిన కన్కల్ పాలకవర్గం

**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** తాడ్వాయి మండలం కన్కల్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల విజయం సాధించిన సర్పంచ్ రవీందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి నిరంతరం పనిచేయాలని, ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా సేవ చేయాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్ వారికి సూచించారు.



## బాలికల వసతి గృహంలో స్వచ్ఛ భారత్

**అక్షరటుడే, ఆర్మూర్:** పట్టణంలోని శాస్త్రీ నగర్ కాలనీలోని తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల (బాలికల) కళాశాల వసతి గృహం ఆవరణలో ఆదివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. మహాత్మ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహం ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఆదివారం ఒకగంట నినాదంతో చేస్తున్న ఈ స్వచ్ఛ కార్యక్రమం విజయవంతంగా 33 వారాలు పూర్తి చేసుకుందన్నారు. ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం వార్డెన్ కర్నాల సుజన ప్రియ, సిబ్బంది లావణ్య, కళాశాల విద్యార్థినులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, బొగడమీది ప్రశాంత్, వేద రాజ్ కుమార్, నరేందర్, గణేష్, చోలా రాకేష్, కుతాడి ఎల్లయ్య, జంగిడి భోజన్న, శ్యాంసుందర్, కృషివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యంమత్తులో యువకుడి వీరంగం..

### సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసు నమోదు

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** మద్యం మత్తులో ఓ యువకుడు వీరంగం సృష్టించాడు. నిజామాబాద్ నగరంలో శనివారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని సాయిరెడ్డి పెట్రోల్ పంప్ సమీపంలోని ఓ పాన్‌షాప్ వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో అక్కడే విధుల్లో ఉన్న కానిస్టేబుల్ అబ్బులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు రోడ్డుపై వాహనాలను తొలగించాలని కోరారు. ఇదే క్రమంలో ఓ ఆటోను సైతం రోడ్డుపై నుంచి తొలగించాలని చెప్పగా.. సదరు ఆటోడ్రైవర్ ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై తిరగబడ్డాడు. బెదిరింపులకు దిగాడు. 'నన్ను ఆటో తీయాలని చెబుతావా' అంటూ తన వద్ద ఉన్న కత్తిని చూపిస్తూ కానిస్టేబుల్‌ను బెదిరించాడు. వెంటనే ట్రాఫిక్ కానిస్టేబుల్ కత్తిని స్వాధీనం చేసుకుని.. అధికారులకు సమాచారం ఇచ్చాడు. ఆటోను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు మేరకు సదరు యువకుడిపై సిటీ పోలీస్ యాక్ట్ కింద ఆటోడ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో పేర్కొన్నారు.

## నీటిమడుగులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**అక్షరటుడే, బాన్సువాడ:** నీటి మడుగులో పడి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన బాన్సువాడ పట్టణంలోని వారాంతపు సంతలో ఉన్న వాటర్ ట్యాంక్ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. సీఐ తుల శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. వాటర్ ట్యాంక్ సమీపంలో నీటి మడుగులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందనే సమాచారంతో పోలీసులు ఘటనాస్థలానికి వెళ్లారు. మృతుడికి 30 నుంచి 35ఏళ్ల వయస్సు ఉండవచ్చని.. మృతుడి ఛాతిపై 'బేబి'అని రాసి ఉందని పేర్కొన్నారు. సమాచారం కోసం బాన్సువాడ పట్టణ పోలీసులను సంప్రదించవచ్చని సూచించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి విచారణ చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.





గాంధారిలో బారులు తీరిన ఓటర్లు



లింగంపేటలో పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు



# రెండో విడత పోరు ప్రశాంతం



ఓటు వేసిన యువతి



నాగిరెడ్డిపేట మండలంలో పరిశీలిస్తున్న అధికారులు



మోపాల్ మండలం సిర్పూర్ గ్రామంలో సీపీ తనిఖీ..



ఎల్లారెడ్డి మండలం మల్లయ్యపల్లిలో..



ఎల్లారెడ్డిలో పోలింగ్ కేంద్రంలో అధికారులు



ఎల్లారెడ్డి మండలం మాచాపూర్‌లో వీల్ చైర్‌లో పోలింగ్‌కు వెళ్తున్న వృద్ధుడు



ఓటువేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్



ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే సురేందర్



వీల్‌చైర్‌లో వచ్చిన వృద్ధుడు



గొట్టుముక్కల గ్రామంలో ఓటువేసిన యువకులు

## ఉమ్మడి జిల్లాలో గెలుపొందిన అభ్యర్థులు వీరే..

కామారెడ్డి నియోజకవర్గంలో రెండో విడతలో ఒంటిగంట వరకు పోలింగ్ ప్రశాంతంగా ముగియగా.. రెండు గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమైంది. సాయంత్రం 7 గంటల వరకు అందిన సమాచారం మేరకు గెలిచిన సర్పంచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.

– అక్షరటుడే, నెట్‌వర్క్

### మాక్లూర్

| | |
|---|---|
| అమ్రాద్ తండా | నందిని |
| కొత్తపల్లి | రత్నకుమారి |
| గంగరమంద | శోభ |
| చిక్లి | భూమన్న |
| బొంకన్‌పల్లి | మధు |
| మాందాపూర్ | మహేష్ |
| మాదాపూర్ | రవి |
| ముత్యంపల్లి | సుప్రియ |
| ముల్లంగి (బి) | ధర్మపతి |
| మెట్టు | నవీన |
| మెట్‌పల్లి | పద్మ |
| వల్లభాపూర్ | గంగాధర్ |
| వెంకటాపూర్ | అంజయ్య |
| వేణుకిసాన్‌నగర్ తండా | సరోజ |
| సట్లాపూర్ తండా | సూర్యనారాయణ |
| సింగంపల్లి తండా | శాంతాబాయి |

### జక్రాన్‌పల్లి

| | |
|---|---|
| అర్గుల్ | సాయన్న |
| నల్లగుట్ట తండా | ప్రమీల |
| మనోహరాబాద్ | లక్ష్మి |
| మునిపల్లి | సాయరెడ్డి |
| వివేక్‌నగర్ తండా | మిజోరాం |

### డిచ్‌పల్లి

| | |
|---|---|
| ఆరెపల్లి | మోనాబాయి |
| కొరట్‌పల్లి తండా | సంగీత |
| దేవనగర్ క్యాంప్ | యూసుఫ్ |
| దేవపల్లి క్యాంప్ | సురేష్ |
| నక్క తాండ | సునీత |
| నక్కలగుట్ట తండా | దేవీసింగ్ |
| నడిపల్లి తండా | శాంతిలాల్ |
| నర్సింగ్‌పూర్ | శోభ |
| బీబీపూర్ తండా | లక్ష్మణ్ |
| బీబీపూర్ | రవీందర్ |
| మిట్టపల్లితండా | సేవంత్ |
| ముల్లంగి | శ్రీనివాస్ |
| యానంపల్లి తండా | నీల |
| వెస్లినగర్ తండా | విజయ్‌కుమార్ |
| సాంపెల్లి | సంధ్య |
| సాంపెల్లి తండా | మమత |
| సుద్దపల్లి | రూప |

### ఇందల్వాయి

| | |
|---|---|
| ఇందల్వాయి తండా | సుదార్ నాయక్ |
| ఎల్లారెడ్డిపల్లి | సుజాత |
| కొత్తకొరుట్ల తండా | లక్ష్మి |
| గంగారాం తండా | సంగీత |
| గండి తండా | వనిత |
| చంద్రయాన్‌పల్లి | రఘు |
| జి.కె. తండా | శిరీష |
| దేవి తండా | గణేష్ |
| దొన్కల్ | రోహిత్ |
| నల్లవెల్లి | రాజేంధర్ |
| మెగ్యానాయక్ తండా | బంతీలాల్ |
| రంజిత్‌నాయక్ తండా | రాజు |
| రూప్లానాయక్ తండా | హరిసింగ్ |
| లోలం | రామకృష్ణ |
| వెంగల్‌పహాడ్ | గంగాధర్ |
| స్టేషన్ తండా | భారతి |

### ధర్పల్లి

| | |
|---|---|
| ఇందిరానగర్ తండా | బాలు |
| ఎస్.బి. తండా | రమేష్ |
| కేశారం | నర్సారెడ్డి |
| కొట్టాల్‌పల్లి | లత |
| దమ్మన్నపేట్ | వసంత |
| ధనంబండ (టి) | సోనా |
| నడిమి తండా హేలు | |
| మోపాల్ (మం) | లిఖిత |
| బెల్య తండా | రావుజీ |
| మద్దుల్ తండా | అరుణ |
| మరియాతండా | జ్యోతి |
| మోబినాసాబ్ తండా | బాలు |
| వాడి | మోహన్ |
| సీతాయిపేట్ | భూమేష్ |

### మోపాల్

| | |
|---|---|
| ఎల్లమ్మకుంట | తిరుపతి |
| ఒడ్డెర కాలనీ | సుమలత |
| కస్బాగ్ తాండ | సుధాసింగ్ |
| కాల్పోల్ | రవి |
| కులాస్‌పూర్ తాండ | లలితాబాయి |
| గుడితండా | ప్రభాకర్ |
| తానాఖుర్దు | జలందర్‌రెడ్డి |
| బైరాపూర్ | శాంత |
| శ్రీరాంనగర్ తండా | సరోజ |

### సిరికొండ

| | |
|---|---|
| ఒర్జన్ తాండబానావత్ | బుజ్జి |
| కుర్దుల్ పేట | నవనీత |
| గడ్డమీది తండా | రాంసింగ్ |
| గోప్యనాయక్ తాండ | మాలావత్ సుబ్బ |
| జంగిలోడి తండా | గంగాధర్ |
| జగదాంబ తండా | సుగుణ |
| తాట్‌పల్లి | షీలా |
| దూప్యతండా | చందర్‌నాయక్ |
| పందిమడుగు | గోవింద్ |
| పాకాల | బాలు |
| పోతూన్నర్ | మహిపాల్ |
| మెట్టుతాండ కేతావత్ | తిరుపతి |
| సర్పంచ్ తండా | శోభ |
| సర్పెల్లి తండా | చందర్ |

### నిజామాబాద్ రూరల్

| | |
|---|---|
| కేశాపూర్ | గంగారెడ్డి |
| గాంధీనగర్ | సురేష్ |
| ధర్మారం (యం) | ప్రసాద్ |
| ధర్మారం తండా | కల్పన |
| పాల్దా | ప్రభాకర్ |
| మల్లారం | గోపి |
| ముత్తకుంట | సవిత |
| లింగితండా | రమేష్ |
| శ్రీనగర్ | సమీరాజా |

### నాగిరెడ్డిపేట్ మండలం

| | |
|---|---|
| అక్కంపల్లి | వెంకాగౌడ్ |
| అచ్చాయిపల్లి | సాయిలు |
| ఆత్మకూర్ | లక్ష్మి |
| కన్నారెడ్డి | బిసాయిలు |
| గోలిలింగాల | రోజా |
| చిన్న ఆత్మకూర్ | అనిత |
| చేనూర్ | మురళి గౌడ్ |
| జప్తి జాన్కంపల్లి | వర్షిణి |
| ధర్మారెడ్డి | లక్ష్మి |
| నాగిరెడ్డిపేట | మన్నె వెంకట్ |
| పల్లెబొగుడ తండా | పార్వతిబాయి |
| పోచారం | సంజీవరావు |
| బంజారా తండా | సురేష్ |
| బెజుగం చెరువు తండా | భాస్కర్ |
| మాటూర్ | సతీష్ |
| మాసానిపల్లి | సునంద |
| మెల్లెకుంట తండా | బాల్య |
| లింగంపల్లి కలాన్ | అనిత |
| వాడి | మహేందర్ |
| వెంకంపల్లి | జ్యోతి |

### ఎల్లారెడ్డి మండలం

| | |
|---|---|
| అజామాబాద్ | మానస |
| గుడివెనుక తండా | రవినాయక్ |
| తిమ్మాపూర్ | సోని |
| తిమ్మారెడ్డి తండా | రాములు |
| దావల్ మల్కపల్లె | దీవెన |
| మత్తమల్ | విజయకుమార్ |
| మల్లాయిపల్లి | లక్ష్మి |
| రుద్రారం | సందీప |
| లక్ష్మాపూర్ | మంజుల |
| మౌలానఖేడ్ | చంద్రశేఖర్ |
| వెంకటాపూర్ | సాయిలు |
| సాథెల్లి | రాధ |
| సోమరిగడి తండా | ప్రియాంక |
| సోమరిపేట్ | పాపయ్య |
| హాజీపూర్ తండా | రతన్ |

### పిట్లం మండలం

| | |
|---|---|
| అన్నారం కలాన్ | రూప |
| అల్లాపూర్ | విజయ |
| కంభాపూర్ | సుజాత |
| కోమటిచెరువు తండా | కవిత |
| గౌరారం | హన్మంత్‌రావు |
| గౌరారం తండా | మునావత్ కవిత |
| ధర్మారం | మారుతి |
| పారేడుపల్లి | రవి |
| బండపల్లి | శ్రీకాంత్ |
| బుర్నాపూర్ | రాజ్‌కుమార్ |
| బొల్లకపల్లి | విఠల్‌యాదవ్ |
| ముంబాజీపేట్ తండా | అనాస్‌రావు |
| ముస్తాపూర్ | రాధ |
| మెంగారం | మౌనిక |
| సిద్దాపూర్ | సునీత |
| హస్నాపూర్ | లావణ్య |
| రాంపూర్ కలాన్ | అనిత |

### లింగంపేట మండలం

| | |
|---|---|
| అయ్యపల్లి | లింగయ్య |
| అయ్యపల్లి తండా | కవిత |
| ఎల్లారం | రాజలింగం |
| ఒంటేరుపల్లి | సౌజన్య |
| కొయ్యగుండు తండా | కాంస |
| జగదాంబ తండా | స్వరూప |
| నల్లమడుగు పెద్ద తండా | సంగీత |
| పోల్కంపేట | రమేష్ |
| బాణాపూర్ | సంగమేశ్వర్ |
| బాణాపూర్ తండా | పీర్‌సింగ్ |
| మాలపాటి | అశ్విని |
| మాలోత్ తండా | రవీందర్ |
| మాలోత్ సంగ్యానాయక్ తండా | సక్రు |
| రాంపల్లి | స్వరూప |
| రాంపల్లి స్కూల్ తండా | రుక్కి |
| లింగంపల్లి (కె.డి) | ప్రత్యూష |
| శెట్‌పల్లి | శ్రీనివాస్ |
| సజ్జన్‌పల్లి | సిద్ధవ్వ |

### నిజాంసాగర్ మండలం

| | |
|---|---|
| ఆరెపల్లి | నందాస్ మోహన్ |
| జక్కాపూర్ | పోచయ్య |
| నర్సింగ్‌రావుపల్లి | అంజలీదేవి |
| బ్రాహ్మణ్‌పల్లి | చంద్రకళ |
| మంగ్లూర్ | రాజు |
| మల్లూరు తండా | నారాయణ |
| మాగి | సుమిత్ర |
| సుల్తాన్‌నగర్ | బ్రహ్మం |
| వడ్డేపల్లి | అంజయ్య |

### గాంధారి మండలం

| | |
|---|---|
| కాయితి తండా | నాజీబాయి |
| గొల్లడి తండా | సవి |
| చెన్నాపూర్ | నాగయ్య |
| తిప్పారం తండా | గంగారాం |
| దుర్గం | చంద్రిబాయి |
| నీరల్ తండా | రవీందర్ |
| పర్మల్ల తండా | చందర్ |
| పిస్కుల్‌గుట్ట తండా | రేనాబాయి |
| మాతు సంగెం | వందన |
| లొంక తండా | సురేందర్ |
| రాంపూర్ గడ్డ | ఈమ్లు నాయక్ |
| మేడిపల్లి | రోజా |
| సోమారం | సుమిత్ర |
| సోమ్లానాయక్ తండా | హరిత |
| హేమ్లానాయక్ తండా | సురేష్ |

### మహ్మద్‌నగర్ మండలం

| | |
|---|---|
| కోమలాంచ | లక్ష్మి |
| గాలిపూర్ | సాయికిరణ్ |
| గున్కుల్ | రమేష్ |
| తెల్గాపూర్ | మేఘన |
| మగ్దుంపూర్ | బేగం సయీద్ |
| హసన్‌పల్లి | హరిన్‌కుమార్ |